


# గిలిగింత

-ఎస్సారె

**వి**శాలాక్షి అందమైన కళ్ళల్లో ఎన్నెన్ని భావాలో! చలాకి మెరుపు, అయిస్కాంతపు ఆకర్షణ. టేబుల్ కవతల మూడడుగుల దూరంలో ఎదురుగా కూర్చొని ముందుకు వంగి కళ్ళల్లోకి తొంగిచూస్తూ ఆమె మాట్లాడుతూంటే హిప్నటైజ్ చేయబడ్డట్టు అటే చూస్తుండి పోయాడు జోగారావు.

జోగారావు హెడ్‌క్లర్క్ అయి రెండో సంవత్సరం ముప్పైఏళ్ళపాటు చిన్నక్లర్కు, పెద్దక్లర్కుగా పనిచేశాక, సర్వీసు చివరిదశలో దొరికింది తనుఎన్నాళ్ళో ఎదురుచూస్తున్న ప్రమోషను, దాంతో ఆ సెక్షన్‌కి హెడ్‌క్లర్క్ అయ్యాడు. ఆ సెక్షన్‌లో ప్యూన్‌లతో కలిపి ఎనిమిదిమందున్నారు. వాళ్ళందరికీ అతను పెద్ద. ఆఫీసర్‌కి కూడా లేని అధికారాలు జోగారావు కున్నాయి. వాళ్ళ హాజరీల దగ్గరనుండి సెలవుల మంజూరీ వరకూ, అవసరమైనప్పుడల్లా బయటకు వెళ్ళటానికి పర్మిషన్‌ల మొదలు అబ్సెంట్ అయినా సర్దుబాటు చేసేవరకు అన్ని జోగారావు చేతిలో ఉంటాయి. జోగారావుని దాటి ఏపనీ ఆఫీసర్ దాకా వెళ్ళే సమస్యే లేదు. ఏ దరఖాస్తూ అతని ప్రమేయం లేంది మంజూరు అయ్యే ప్రసక్తే ఉండదు. అందుకే జోగారావు అంటే ఆ సెక్షన్‌లోని వారందర్కీ అతిభక్తి, గౌరవం. ఎప్పుడైనా ఆఫీసర్ జోగారావును దేనికన్నా మందలించాడో ఆ ఆఫీసర్ వెళ్ళాక స్టాఫ్ అంతా కలిసి జోగారావు ఎదుట ఆఫీసర్‌ను తిట్టే వారు. వాళ్ళలా చేయటంవల్ల జోగారావు మనస్సు తేలికయ్యేది.

స్టాఫ్‌లో మెసెంజర్ రమణమ్మ తప్ప అంతా మగవాళ్ళే, రెండు నెలల క్రితం ఓ.ఎల్.డి.సి. (చిన్నగుమస్తా) ట్రాన్స్‌ఫర్ అయితే అతని స్థానంలో వచ్చింది విశాలాక్షి. వచ్చిన రెండు నెలల్లోనే పది సార్లయినా పర్మిషన్ తీసుకొని సంతకం చేసిన కాస్సేపటికి వెళ్ళిపోయుంటుంది. ఇది మిగతా స్టాఫ్ మెంబర్లకు మింగుడు పడడంలేదు. కారణం, జోగారావు చాలా స్ట్రిక్టు మనిషని అందరికీ తెలుసు. కారణాలకు సరైన సాక్ష్యం జోడిస్తే గాని పర్మిషన్ యివ్వడు. అదీ తప్పని పరిస్థితుల్లోనే. అందుకే వాళ్ళ ఆఫీసర్‌కి జోగారావు మీద మంచి నమ్మకం ఉంది. దినచర్యల్లో చిన్నచిన్న మాటల్ని పట్టించుకోడు వాళ్ళ అధికారి. అంతా జోగారావు మీదే వదిలేస్తాడు. జోగారావు కూడా సిన్సియారిటీతో తన బాధ్యతల్ని నిర్వహిస్తాడు. కాని ఈ విశాలాక్షి విషయంలో జోగారావుకేం ఐపోతుందో? తను ఏది అడిగినా కాదనడు. పైగా పెండింగ్ పనులేమైనా ఉంటే

పక్కోడికైనా అప్పగించి తొందరగా పూర్తి చెయ్యమని వత్తిడి చేస్తాడే గాని ఆపని నీతోఎందుకు కాదని విశాలాక్షిని అడగడు. వేరే వాళ్ళు చిన్న పొరపాటు చేసినా క్షమించడు. అయినా జోగారావును ఆ స్టాఫ్ లో ఎవ్వరూ తిట్టుకోరు. పనివరకే ఆ కాఠిన్యం. మనిషి వ్యక్తిగతంగా చాలామంచివాడు. తాను కూడా ఆఫీసు బందయ్యేదాకా పనిలో మునిగి ఉంటాడు. ఆఫీసువిషయాలు తప్ప ఆఫీస్ అవర్స్‌లో ఏ చర్చలూ అతనిముందు సాగవు. పిచ్చాపాటి మాట్లాడేందుకు అవకాశమే యివ్వడు. అందర్నీ ఏదో పనుల్లో యిరికించి బిజీ చేసేస్తాడు.ఖాళీలు లేక, ప్రమోషన్ లకు ఛాన్సు దొరక్క యిన్నాళ్ళూ క్లర్క్‌గానే పడి ఉన్నాడు తప్ప అతనికున్న మంచి ట్రాక్ రికార్డ్‌తో ఏనాడో ఆఫీసరు అయి ఉండాల్సిన వాడు. అలాంటి జోగారావులో విశాలాక్షి వచ్చాక ఏదో మార్పు కన్పిస్తూనే ఉంది.

★ ★ ★ ★ ★

విశాలాక్షి జోగారావు టేబిల్ దగ్గర వచ్చి ఆగింది. జోగారావు తలెత్తి చూశాడు. విశాలాక్షి చిరునగవు పెదాలతో పాటు చిలిపిగా కళ్ళల్పో కదిలింది. దొండపండుల్లాంటి పెదాల మధ్య ముత్యాల్లా మెరుస్తూ కనిపించాయి పళ్ళు. మంచి పొడవు, పొడవుకు తగ్గ నిండు శరీరం, ముప్ఫై దాటిన వయస్సు - విశాలాక్షి ఆఫీసులో అడుగుపెడ్తే చాలు, ఆఫీసుకే నిండుదనం వస్తుంది. ఆమె సెలవుపెట్టిన రోజున ఆఫీసంతా నిర్జీవంగా కనిపిస్తూంటుంది జోగారావుకి. అయినా ఆమె సెలవు అడగటమే ఆలస్యం, వెంటనే మంజూరయ్యేలా చేసేస్తాడు జోగారావు. ఇతరుల విషయంలో ఎన్నో ఆరాలు తీసిగాని సెలవు రికమెండ్ చెయ్యడు. జోగారావు అలా మారటానికి కారణం విశాలాక్షి అందము మాత్రమే కాదు. ఎందుకంటే ఎంతో మంది అందమైన ఆడవాళ్ళతో తన ముప్ఫై ఏళ్ళ సర్వీసులో ఎంతో చనువుగా ఉండే అవకాశాలు దొరికాయి. కాని ఇంతలా ఎవ్వరూ జోగారావును ఆకర్షించలేదు. విశాలాక్షి ప్రవర్తనే దీనికి కారణం. విశాలాక్షి ఇతర స్టాఫ్‌మెంబర్స్‌తో అంత చనువుగా ఉండదు. అవసరాన్ని మించి మాట్లాడదు. ఆప్యాయంగా కలిసి ఉన్నా, అర్థాలు వెతుక్కోవలసి వచ్చే చనువును ప్రదర్శించదు. కాని జోగారావు విషయం లో ఆమె ప్రవర్తనే వేరు. జోగారావుకు ఆమెకు ఇరవై ఏండ్ల వయస్సు తేడా ఉంటుంది. ఓ పెద్దమనిషన్న గౌరవంతో కూడిన చనువా?అది కాదు.ఆ చనువు వేరు.ఆ ప్రవర్తన వేరు. విశాలాక్షి జోగారావుతో ప్రదర్శించే చనువు అలా అనిపించదు.జోగారావు కనిపిస్తే ఆమె ముఖంలో చిరునవ్వు లాస్యమాడుతుంది. వళ్ళంతా వయ్యారంగా ఊగిపోతుంది.కళ్ళల్పో గుచ్చి గుచ్చిచూస్తుంది. కళ్ళేదో చిలిపిగా మాట్లాడుతున్నట్లు అనిపించేలా రెప్పల్ని వాల్చకుండా మురిపిస్తూంటుంది. జోగారావు చూడచక్కని వాడే. కాని వయస్సు ఛాయలు ముఖంలో స్పష్టంగా కన్పిస్తుంటాయి. సాల్ట్ పెప్పర్ మీసాలు, ఓ మోస్తరు బట్టతల, గొంతుకింద ఇప్పుడిప్పుడే ముడతలు పడ్తూన్న చర్మము వయస్సును చాటు తున్నా; చక్కటి ముక్కు, అందమైన కళ్ళు, విల్లుల్లాంటి కనుబొమ్మలు - ఇప్పటికి జోగారావు ముఖంలో ఆకర్షణ తగ్గలేదు. విశాలాక్షి చనువు ఈ విషయాన్ని ధృవీకరిస్తున్నట్లు జోగారావు మనస్సు అంగీకరించక తప్పటం లేదు. అందుకే జోగారావు మనస్సులో ఎప్పుడో మరచి పోయిన గిలిగింతలు మళ్ళీ మొదలయ్యాయి. అద్దం ముందు నిల్చుని మళ్ళీ పరీక్షగా తనను తాను చూసుకోవటం మొదలెట్టాడు. జోగారావు-ఇరవై ఏళ్ళ ముందు అలా చూసుకుంటుండేవాడు.

తన ఎదురుగా అప్సరసలా నిల్చొని ఉన్న విశాలాక్షిని కూర్చో

**కల్పనా చావ్లా**

ఫిబ్రవరి 1, 2003 న అమెరికా అంతరిక్ష నౌక 'కొలంబియా' నేల కూలిన దుర్ఘటనలో భారతసంతతికి చెందిన డా॥ కల్పనా చావ్లా అనే వ్యోమగామి మరణించింది. ఈమె తొలి భారతీయ మహిళా వ్యోమగామి, హర్యానాలోని కర్నాల్‌లో జన్మించి 1984 లో అమెరికా లోని ఏరో స్పేస్ ఇంజనీరింగ్‌లో ఎం.ఎస్.డిగ్రీ పూర్తిచేసింది. ఈమె జ్ఞాపకార్థం భారత వాతావరణ ఉపగ్రహమైన 'మెట్‌శాట్' కు 'కల్పన-1' అని పేరు పెట్టారు.

మన్నట్లు సైగచేశాడు జోగారావు. కుర్చీని టేబుల్‌కి దగ్గరగా లాక్కొని కూర్చుంటూ "యు ఆర్ లుకింగ్ గ్రేట్ టుడే" అంది ఎప్పటిలాగేచిరునవ్వు చిందిస్తూ. జోగారావు సంతోషాన్ని అణుచుకుంటూ కుర్చీలో అటూ యిటూ కదిలాడు. మళ్ళీ తనే అంది "సార్ మిమ్మల్ని డిస్టర్బ్ చెయ్యటం లేదు కదా" అంటూ.

"నో నో" అంటూ చూస్తున్న ఫైలు పక్కనపెట్టి "ఇక మాట్లాడు" అన్నట్లు విశాలాక్షి కళ్ళల్లోకి చూశాడు జోగారావు. విశాలాక్షి కళ్ళు చిలిపిగా జోగారావు కళ్ళతో కలిశాయి. జోగారావు చూపు తప్పించుకొని "అంతా కూలాసేనా" అన్నాడు ఏదో అడగాలన్నట్లు.

"సర్ ! ఓ మాట చెప్పనా, అన్యదాభావించరు కదా" మేను రంగులో కలిసిపోయిన తన బంగారు గాజుల్ని సర్దుకుంటూ అంది విశాలాక్షి.

"చెప్పు"

"సర్ ! మీరు బయట పెద్దూన్నంత వయస్సు మీకు లేదు"

"అంటే"

"యు ఆర్ స్టిల్ యంగ్ అండ్ ఎట్రాక్టివ్ కాని...." అంటూ ఆగిపోయింది విశాలాక్షి.

"................"

"ఫిఫ్టీస్‌లోనే అంతా అయిపోయిందనుకుంటారు కొందరు. సెవన్‌టీస్‌లో కూడా అంతే యవ్వనాన్ని ప్రదర్శిస్తారు కొందరు. అంటే మనిషి స్థితి మనస్సు మీద ఆధారపడి ఉంటుంది. మనో యవ్వనం శరీరాన్ని యవ్వనంగా ఉంచుతోంది."

జోగారావు అటూ యిటూ స్టాఫ్ వైపు చూశాడు, ఎవ్వరైనా చెవి కొరుక్కుంటూన్నారేమోనని. అందరూ తమ తమ పనుల్లో నిమగ్నమై ఉన్నట్లు కన్పించి, కాస్త రిలాక్స్ అయి ఓ చిరునవ్వును విసిరాడు విశాలాక్షి కళ్ళల్లోకి చూస్తూ. విశాలాక్షి సంభాషణ కొనసాగిస్తూ "మీరు హెర్ డై చేసుకుంటే చాలా యంగ్‌గా కన్పిస్తారు. రోజు మార్నింగ్‌వాక్ మొదలెడ్తే ట్రిమ్‌గా తయారవుతారు. స్టామినా పెరుగుతుంది. అప్పుడు అద్దంముందు నిల్చొంటే మిమ్మల్ని మీరే గుర్తుపట్టలేరు" అంది. విశాలాక్షి ఇంత మాట్లాడగల్గిందంటే జోగారావు ఆమెకు ఎంత చనువు యిచ్చాడో, ఆమె వైపు ఎంత మొగ్గాడో ఆమెకు తెల్సిపోయింది.

"ఇవన్నీ నా చేత ఎందుకు చేయిస్తున్నావ్"అని అడగాలనుకున్న జోగారావు, ఆమాత్రం అర్థం చేసుకోలేని మూర్ఖుడని అనుకోగలదనుకొని ఏమీ అనలేదు. ఆమె ప్రశంసకు, సలహాకు లోలోన పొంగి పోతూనే పైకి ఏమీ లేనట్లు నటిస్తూ ఓ చిరునవ్వుతో సమాధానం సరిపెట్టాడు.

విశాలాక్షి ఓ క్షణం ఆగి "సర్" అంది.

"ఊ" చెప్పమన్నట్లు సైగ చేశాడు.

"మా అత్తమ్మ ఆరోగ్యం సరిగ్గాలేదు. ఊరికెళ్ళాల్సి వచ్చింది. ఓ వారం సెలవు కావాలి". వయ్యారంగా ముందుకు వంగి జోగారావు ముఖంలోకి చూస్తూ అడిగింది విశాలాక్షి.

"ఆడిట్ ఇన్‌స్పెక్షన్ ఉందిగదా. బోలెడు పని పెండింగ్ ఉంది. గోపి కూడా సెలవులోఉన్నాడు..."

"మీరు అనుకుంటే ఏదీ అడ్డురాదు" గోముగా అంది విశాలాక్షి.

"మొన్ననే ఆఫీసర్ పిల్చి చెప్పాడు ఎవ్వరికీ సెలవులు రెకమండ్ చెయ్యొద్దని......" ఆలోచనలో పడిపోయాడు జోగారావు.

"మీరెలాగైనా మ్యానేజ్ చెయ్యగలరన్న నమ్మకంతో మా ఆయన కూడా సెలవు పెట్టేశారండీ. ఒక్క వారమేకదా. ఇలా వెళ్ళి అలా వచ్చేస్తా" అంది విశాలాక్షి.

జోగారావు ఇబ్బందిలోపడిపోయాడు. "విశాలాక్షి సెక్షన్ జాయిన్ అయి ఆరునెలలు కూడా కాలేదు.

## బెర్ట్రండ్ రస్సెల్
(1872-1970)

రస్సెల్ గణితశాస్త్రవేత్త. అయినా తత్త్వవేత్తగా, మానవతావాదిగానే ఖ్యాతి పొందాడు. బ్రిటన్‌లో ప్రభువుల కుటుంబంలో జన్మించాడు. 'ది ఫిలాసఫీ ఆఫ్ లైబ్నిజ్, ది ప్రిన్సిపుల్స్ ఆఫ్ మేథమేటిక్స్, ఇంట్రడక్షన్ టు మేథమెటికల్ ఫిలాసఫీ, మ్యారేజ్ ఎండ్ మోరల్స్, మొదలగు గ్రంథాలు రాశాడు. 1954లో ఐన్‌స్టీన్ వంటి వారిని కలుపుకొని ప్రపంచ శాంతి నిరాయుధీకరణ, అణ్వస్త్ర నిర్మూలన కోసం కృషి చేశాడు. 2 ఫిబ్రవరి 1970 న మరణించాడు.

బోలెడు సెలవులు తీసుకుంది. ఇప్పటికే ఆఫీసరు గుర్రుమంటున్నాడు. మళ్ళీ సెలవంటే....."లోలోనే అనుకుంటూ "ఆఫీసర్‌తో చెప్పి చూస్తాను. ఫామ్ ఫిలప్ చేసి తీసుకురా" అన్నాడు.

విశాలాక్షి లీవు లెటర్ తీసుకొని ఆఫీసర్ ముందు నిల్చున్నాడు జోగారావు.

"మొన్ననే కదా చెప్పాను ఎవ్వరికీ సెలవులు రెకమండ్ చెయ్యొద్దని" మొహం చిట్లించి గద్దించాడు ఆఫీసర్.

"మీకు తెల్సు గదా సార్, తప్పని సరి పరిస్థితుల్లో తప్ప నేనెవ్వరికీ సెలవు రెకమండ్ చెయ్యనని. ఈమె అత్త ఆరోగ్యం బాగాలేదంటే పోక తప్పదు కదా. కోడలు రాలేదని లోకులు కూస్తారు కదా" అంటూ జోగారావు చెప్పుకుపోతూంటే

"ఆమె తరుపున లాయర్‌లా వాదిస్తున్నావా" అంటూ కరకరా చూసాడు ఆఫీసరు.

జోగారావు ఆ లెటరు తీసుకొని వెనుదిరిగి వచ్చి విశాలాక్షితో "నేను రెకమండ్ చేశాను, సాంక్షన్ చేయ డానికి ఇబ్బంది పడుతున్నాడు. ఈ లెటర్ తీసుకొని పోయి ఆయన్ని కలసి నీ యిబ్బంది చెప్పుకో" అన్నాడు.

"సరే సర్" అంటూ విశాలాక్షి లీవ్ లెటర్ తీసుకొని ఆఫీసర్ వద్దకు వెళ్ళి "నమస్కారం సార్" అంటూ ట్రేడ్‌మార్క్ చిరునవ్వుతో ఆఫీసర్ ను గ్రీట్ చేసింది.

"ఎస్..." అంటూ గాంభీర్యాన్ని ప్రదర్శించాడు ఆఫీసర్.

"సర్...." అంటూ వయ్యారంగా ముందుకు వంగి ఆఫీసర్ టేబుల్ మీద లీవ్ లెటర్ పెట్టి పెన్ను మునిపంట అదిమి పట్టుకొని ఆఫీసర్ ముఖంలోకి చూస్తూ నిలబడింది విశాలాక్షి.

"ఎన్నాళ్ళైంది నువ్వు జాయిన్ అయి" ఆమె కళ్ళళ్ళోకి చూస్తూ అడిగాడు ఆఫీసర్.

"ఆర్నెల్లు అయింది సర్".

"నిన్ను మొదటిసారి చూస్తున్నాను".

"చాలా సార్లు చూశారు సార్"

"మొదటిసారి కల్సి మాట్లాడానేమో"

"ఔను సార్"

"సెలవు ఎన్నాళ్ళో"

"వారం రాశాను సార్"

"సరే, జోగారావుకు చెప్పు నీ పని వేరే వాళ్ళ కప్పగించి పూర్తి చేయించమని, నువు కూడా మాటి మాటికి సెలవు తీసుకోవడం మానాలి. వచ్చాక అప్పుడప్పుడూ కలుస్తూంటే స్టాఫ్‌లో ఎవరున్నారో ఎలా ఉన్నారో తెలుస్తూంది. వెళ్ళు" అంటూ లీవ్ లెటర్ మీద సంతకం పెట్టి "జోగారావుకిచ్చెయ్" అంటూ విశాలాక్షి చేతికి అందించాడు.

★ ★ ★ ★ ★

జోగారావు నాల్గుగంటలకే లేచాడు. జోగారావు భార్య కమలమ్మ లేచి "ఏమైందండీ, ఏంటీ రోజు అసలే నిద్దుర పట్టలేదు మీకు" అంది.

"ఏమైందని" కసురుకున్నాడు జోగారావు.

"అదే మిమ్మల్ని అడుగుతున్నాను. రోజూ ఏడుగంటల దాకా కదలకుండా పడుకునే వారు...."

"అలా పడుకొనే దద్దమ్మలా తయారవుతున్నాను. ఆఫీసులో కూర్చొని ఆవులిస్తూ ఉంటున్నాను. లేని వయసును మీదేసు కొని అందరికీ పెద్దయ్యలా కనిపిస్తున్నాను. అందుకే ఒక నిర్ణయానికి వచ్చాను. పెందలాడే లేసి అలా రోడ్డుమీద రోజుకో ఐదు కిలో మీటర్లు నడిస్తే కాస్త శరీరం గట్టిపడుతుంది. ఆఫీసులో పని చురుగ్గా సాగుతుంది. నేను చురుగ్గా ఉంటే నా స్టాఫ్ నన్ను చూసి చురుగ్గా పని చేస్తారు, యధారాజా తథా ప్రజా అన్నట్లు" హుషారుగా జవాబిచ్చాడు జోగా రావు. కమలమ్మ జోగారావులోని ఆకస్మిక మార్పుకు నిర్ఘాంతపోలేదు కాని అయోమయంలో పడిపోయింది.

మార్నింగ్‌వాక్ పూర్తయ్యాక

**సత్యేంద్రనాథ్ బోస్**

కలకత్తాలో జన్మించాడు. 1956లో విశ్వభారతి విశ్వ విద్యాలయానికి వైస్ ఛాన్సలర్‌గా నియమించబడినాడు. ఈయన కృషి చేసిన ప్రధాన రంగాలు కాంతి, క్వాంటమ్‌ల లెక్కలకు సన్నిహిత సంధాన గుణకాలకు సంబంధించినవి. ప్రాథమిక కణాల పరిశీలనలో వీరు చేసిన కృషికి గుర్తుగా పరమాణు కేంద్రకంగా వుండే కణాలను 'బోసాన్'లు అని పిలుస్తారు. 4 ఫిబ్రవరి 1974న ఈయన మరణించాడు.

జోగారావు యింటికి చేరాడు. రాగానే కుర్చీలో గబాలున కూల బడ్డాడు. చెంపలు దవడల్ని తాకాయి. కళ్ళు గుంటల్లోకి యింకి పోయాయి. అర్ధగంట అలాగే కూర్చుండిపోయాడు. తరువాత లేవటానికి శక్తి చాల డంలేదు. మోకాళ్ళు వదులై పట్టుతప్పినట్లువుతూంది. మెల్లి గా కుర్చీపట్టుకుని లేచాడు. ఇదంతా చూస్తూ నిల్చున్న కమ లమ్మ అంది'ఎందుకండీ ఇవన్నీ లేనిపోనివి పెట్టుకుంటున్నారు. అసలు ఆఫీసుకెళ్ళ గలరా' అని.

"నోరు మూసుకోవే ! కాస్త తప్పయింది. మొదటిరోజు రెండు కిలోమీటర్లు – అలా పెంచు కుంటూ కొన్నాళ్ళకు పది కిలోమీటర్ల టార్గెట్‌కు అలవాటయి ఉంటే బావుండేది. వారంలోపల ఏదన్నా మార్పురావాలని.." అంటూ ఆగిపోయాడు.

"ఏం? వారంతర్వాత ఏదన్న కుస్తీలపోటీ ఉందా" వెటకారంగా అంది కమలమ్మ.

"ఇంటి కోడికూర సప్పిడిపప్పుతో సమాన మన్నట్లు నీకు నా విలువేం తెలుసే...." చీదరించు కున్నాడు జోగారావు.

"సర్లే, తయారవ్వండి, ఆఫీసుకెళ్ళరా" అంది కమలమ్మ మాటమారుస్తూ.

"ఈరోజు సెలవని తెలీదా. ఆదివారం కూడా ఆఫీసుండుంటే బావుండేది..." కరకరా కమలమ్మ వైపు చూస్తూ అన్నాడు జోగారావు.

"టీ కాస్తాను, మొహం కడుక్కోండి" అంటూ లోనికి వెళ్ళిపోయింది కమలమ్మ.

జోగారావు మోకాళ్ళను కాస్త మాలీస్ చేసుకొని, పెద్దకూతుర్ని పిల్చి పదిరూపాయలు నోటు యిచ్చి ఓ కాగితంముక్క మీద ఏదో రాసి యిచ్చాడు. "ఆ మూలనున్న షాప్‌లో దొరుకు తోంది తీస్కురా" అని.

"ఏంటదీ..." వంటగది నుంచే కేకేసింది కమలమ్మ. 'నోర్మూస్కొని పని చేసుకోవే. ప్రతి చిన్న విషయంలో తలదూర్చకు' అంటూ తను కూర్చున్నచోటు నుంచే ఉరిమాడు జోగారావు.

జోగారావు బిడ్డ అలా వెళ్ళి యిలా వచ్చేసింది. జోగారావు ఒక రిటైర్డ్ ఫ్రెండ్ ఫ్రాన్సిస్‌ను కలిసి హెయిర్ డై వివరాలు కను క్కున్నాడు. 'గోద్రేజ్ కాలీ మెహందీ' చిన్న ప్యాకెట్టును కొని ట్రై చెయ్య మని సలహానిచ్చాడు ఫ్రాన్సిస్. అతని సలహామేరకే అదే తెప్పించు కున్నాడు జోగారావు. ప్యాక్‌లో ఉన్న సూచనలు క్షుణ్ణంగా చదివాడు. ఒక్కసారే పూసుకుంటే ఎలర్జీ లాంటిది ఐతే ప్రమాదం అని ఫ్రాన్సిస్ చెప్పాడు. ముందు దాన్ని టెస్ట్ చెయ్యాలి. కొంతసేపటి తర్వాత దురద కాని, దద్దులు కాని కాకుంటే ఇక వెంట్రుకలన్నీ నల్లబడ్డట్టే. టెస్ట్ చేసే ముందు దేవుని మనసారా మొక్కుకున్నాడు జోగారావు. ఎలర్జీ లాంటిదేదీ కాకూడదని.

చెవి వెనక హెయిర్‌డై బొట్టు పెట్టుకున్నాడు. కాస్సేపలాగే ఉన్నాడు. ఏమీ కాలేదు. ఎగిరి గంతేశాడు. "హెయిర్‌డై సూట్ అయినట్టే" ముసి ముసిగా నవ్వుకున్నాడు. పెద్దమ్మాయిని కేకేసి "ఓ చిన్న గిన్ని పట్రా" అన్నాడు. హెయిర్‌డై కలుపుకొని అద్దం ముందు కూర్చొని మీసాలకు నిండా పూసు కున్నాడు. ఇది సక్సెస్ అయ్యాక తలకు పూసు కుందాం. అనుకున్నాడు. కమలమ్మ పాలకోసం పక్కవీధిలోకి వెళ్ళి వచ్చేలోగా జోగారావు తన కార్యక్రమం పూర్తి చేశాడు. జోగారావును చూసి నిర్ఘాంతపోయింది. కమలమ్మ. "ఇదేం వేషం?" అంటూ నోరు తెరచింది.

"వేషం కాదు రోగం కాదు నోర్మూసుకో" అంటూ గదిమాడు జోగారావు. "ఈవయస్సులో వెధవ మీసాలన్నీ నరిసి తాతయ్యలా తయారయ్యాను. ఆఫీసులో అందరూ నాది రిటైర్‌మెంట్ వయస్సుం

**ముఖ్దూం మొహియుద్దీన్**
**(1908-1969)**

4ఫిబ్రవరి1908 న మెదక్ జిల్లాలోని ఆంధోల్‌లో జన్మించారు. 1933 నాటికే ఫ్యూడలిజం ఫాసిజం సామ్రాజ్యవాదాల ను నిరసిస్తూ కవిత్వం రాసి మంచి కవిగా పేరు పొందాడు. 1954లో అఖిల భారతట్రేడ్ యూనియన్ కాంగ్రెస్‌కు ఎన్నికయ్యాడు. ఆతిష్ కథ (అగ్ని గుండం), హవేలి, రూపే ఫగ్‌పూర్ మొదలైన కవితలతో పాటు కొన్ని ఉర్దూ కవితా సంకలనాలు ప్రచురించారు.

టుందనుకుంటున్నారు. మా వాళ్ళు దొంగ సర్టిఫికెట్ పెట్టి ఉంటారని అనుకుంటున్నారు. అందుకే ఈ దరిద్రపు వెంట్రుకల రంగు మారుస్తున్నాను" అన్నాడు.

కమలమ్మ విసురుగా లోపలికెళ్తూ "యాభైలో కూడా పదహారేళ్ళ కుర్రోడనుకుంటున్నారు. హుందాగా పెద్దమనిషిలా కనిపించేది పోయి రంగు వేస్కుని కుర్రాడిలా తయ్యారై ఎక్కడ కులక టానికో" గొణుక్కుంది.

జోగారావు కాస్సేపలాగే కూర్చొన్నాడు. కనీసం ఒకగంట ఉంచాక గాని కడగొద్దని ఫ్రాన్సిస్ చెప్పాడు. ఒక గంట అయ్యింది. ముఖమంతా ఏదో దురద మొదలైంది. పెదవి పచ్చి దొండలా వాచింది. నోరు తిమ్మరెక్కుతోంది. జోగారావు వణికిపోయాడు. "అయ్యో ఎలర్జీ అయినట్టుంది" అంటూ కేకేసి బాత్ రూమ్‌కెళ్ళి సబ్బేసి మీసాలు కడిగేశాడు. అయినా మొహం వాచింది. నాలుక బరువెక్కింది. వెంటనే పెద్దబిడ్డను వెంట తీసుకొని డాక్టరు దగ్గరికి పరిగెత్తాడు.

"బాగైంది. డాక్టర్లు యింత పొద్దున్నే వస్తారా? తిక్క కుదిరింది. మళ్ళీ ఈ వెధవవేషాలెప్పుడూ వెయ్యకుండా.."అంటూ కమలమ్మ ఆతురతలోనూ తన సంబరాన్ని ఆపుకోలేకపోయింది.

దగ్గర్లోని నర్సింగ్‌హోమ్‌కెళ్ళి ఇంజక్షన్ తీసుకొని వచ్చాడు జోగారావు.

సాయంత్రానికల్లా కాస్త వాపు తగ్గింది. రెండు రోజులు మాత్రలు వేసుకున్నాడు. గెడ్డంలో చిన్న చిన్న బొబ్బలు చితికాయి. అన్నీ మానే సరికి వారం పట్టింది. అప్పటి దాకా గెడ్డము గీసుకోటానికి వీలు పడలేదు. రోజూ తెల్లని గెడ్డము చూసుకుంటూంటేే తన మీద తనకే చీదర పుట్టేది. "అచ్చం తాతయ్య లాగే కన్పిస్తున్నాను.వెధవ గెడ్డము, మీసాలూనూ, ఇంత తొందర్లో నరిసాయి" అంటూ అసహ్యించు కున్నాడు జోగారావు. ఈ సమయంలో విశాలాక్షి సెలవులో ఉండటం జోగారావు పాలిట వరమైంది. లేకపోతే ఆమెకు తన మీదున్న ప్రేమంతా కరిగిపోయి ఉండేది.

మళ్ళీ ఆదివారం వచ్చింది. గెడ్డం నయమై పోయింది. జోగారావు షేవింగ్ సెట్ తీసుకొని అద్దం ముందు కూర్చున్నాడు. గెడ్డం గీశాడు. మీసాలవైపు చూసుకున్నాడు. "తల వెంట్రుకలు పరువాలేదు. ఇంకా అంతలా తెల్లబడలేదు. ఈ మీసాలే మరీ తెల్లగా మొహం మీద కొట్టొచ్చినట్లు కన్పిస్తున్నాయి." అనుకుంటూ మీసాల మీద రేజర్ తిప్పాడు. "హా! ఎంత లేతగా, అమాయకంగా కనిపిస్తూంది మొహం. స్మూత్‌గా మొహం కళకళలాడ్తూంది. విశాలాక్షి చెప్పింది నిజం" అనుకుంటూ రెండు చేతుల్తో బుగ్గలు తట్టు కుంటూ గదిదాటాడు.

అతన్ని చూడగానే అదిరి పోయింది కమలమ్మ, "వేషం పాడుగాను కొజ్జాగాడిలా కన్పిస్తున్నారు" అంది.

"నోర్ముయ్ ఎందుకు ఏడ్చి చస్తున్నావ్.నువ్వు అమ్మమ్మలా ఉన్నావని నన్నూ ఆ కోవకు చేర్చకు" మండిపడ్డాడు జోగా రావు.

★ ★ ★ ★ ★

జోగారావు అందరికన్నా ముందు వచ్చి ఆఫీసులో తన సీట్లో కూర్చుని ఉన్నాడు. ఒక్కొక్కరే స్టాఫ్ మెంబర్స్ లోనికి వస్తూ జోగారావును 'విష్'చేస్తూ తనసీట్లలో కూర్చుంటూ జోగా రావు వైపు వింతగా చూస్తు న్నారు దొంగచాటుగా. జోగా రావు పెదాలను జేబురుమాల తో దాచుకొని పనిలో నిమగ్న మైనట్లు నటిస్తూనే అందర్నీ గమనిస్తున్నాడు వాళ్ళ రియాక్షన్ కోసం.

"గుడ్ మార్నింగ్ సర్" అంటూ విశాలాక్షి ఆఫీసులో అడుగు పెట్టింది.జేబురుమాలు నోటికి అదిమి పెట్టుకొనే జవాబిచ్చాడు జోగారావు.

**డా॥ గరికపాటి రాజారావు**

**(1915 - 1963)**

5 ఫిబ్రవరి 1915న జన్మించారు. వైద్యవిద్యను అభ్యసిస్తూ మార్క్సిస్టు రాజకీయ ఉద్యమాలవైపు ఆకర్షితు లయ్యారు.ప్రజలను చైతన్యం చేయ డానికి ప్రధాన పాత్రదారుడిగా, దర్శకుని గా 'పుట్టిల్లు' సినిమా తీసారు. పరితాపం, వీరనారి,నాటకాలు రాశారు.జీవితాంతం చిత్తశుద్ధి సిద్ధాంత నిబద్ధతతో కార్యకర్తగా, ప్రజా వైద్యునిగా, నటుడిగా, రచయితగా, ప్రయోక్తగా విశేషంగా కృషిచేశారు.

"ఏమైంది సార్. ఈజ్ సమ్ థింగ్ రాంగ్" అంటూ జోగారావు టేబిల్‌ను చేరింది విశాలాక్షి.

ఏమీ లేదన్నట్లు తలూపాడు జోగారావు.

"కమాన్ సార్ ! మీరేదో దాస్తున్నారు" తనదైన ధోరణిలో వయ్యారంగా అంది విశాలాక్షి.

మెల్లగా జేబురుమాలను దించాడు జోగారావు. ఒక్కసారి నవ్వు ఆపుకోలేకపోయింది విశాలాక్షి. ఆ నవ్వుతో తన్ను కించపరిచనట్లై జోగారావు ముఖం వంకర్లు తిరిగింది. అది పసిగట్టిన విశాలాక్షి "వావ్! బిలీవ్ మి సర్. ఇప్పుడు మీరు మిడిల్ థర్టీస్‌లో కన్పిస్తున్నారు. మీముఖం యిప్పుడు నీట్‌గా ఫెయిర్‌గా ఉంది నవ్వానని ఎగతాళిగా తీసుకోకండి" అంటూ విశాలాక్షి తన సీటువైపు కదిలింది. స్టాఫ్ అంతా జోగారావు కొత్త గెటప్‌ను చూసి నవ్వు ఆపుకోలేక, నవ్వలేక నలిగిపోయారు.

విశాలాక్షి మనస్ఫూర్తిగా తన గెటప్‌ను మెచ్చింది. జోగారావు మనస్సు తేలికైంది. హుషారు పెరిగింది. మామూలుగా అందర్ని తనసీటు దగ్గరికి పిల్చి పని అప్పగించడం జోగారావుకు అలవాటు. కానియివ్వాళ తనే లేచి వెళ్ళి విశాలాక్షికో పని అప్పచెప్పాడు. రెండు ముక్కల్లో వివరించగల్గే పనికి పదినిమిషాలు నిల్చొని తన పర్యవేక్షణలో చేయించి విశాలాక్షి సాన్నిధ్యాన్ని ఆనందించాడు. విశాలాక్షి కూడా విశాలమైన ఆ కళ్ళతో మాటిమాటికి జోగారావు కళ్ళళ్ళోకి చూస్తూ చిలిపి చిరునవ్వులు చిందిస్తూంటే గంటల తరబడి అలాగే గడిచిపోతే బావుండుననిపిస్తూంది జోగారావుకి.

లంచ్ టయమైంది. ఎవ్వరి అలవాట్ల ప్రకారం వాళ్ళు తమ లంచ్‌టయాన్ని ఉపయోగించుకుంటున్నారు. జోగారావు క్యాంటీన్ వైపు నడిచాడు. లేడీస్ లంచ్‌రూమ్ కిటికీ దగ్గరకు చేరేసరికి విశాలాక్షి నవ్వు విన్పించింది. జోగారావు నడకకు బ్రేక్ వేసి 'ఇది విశాలాక్షి నవ్వే' అనుకుంటూ ఆనవ్వును ఆనందించ దానికన్నట్లు ఓ క్షణం ఆగాడు. విశాలాక్షితో ఇంకెవరు కూర్చొని ఉన్నారో జోగారావుకి తెలీదు. ఓగొంతు అంది. "ఏమే జోగారావు ప్రేమలో పడ్డావా" అని.

మళ్ళీ గట్టిగా నవ్వింది విశాలాక్షి "నువ్వు చెప్పావుగదా, జోగారావు చాలా స్ట్రిక్ట్ పర్సన్. ఏడ్పు మూతోడు, దేనికి స్పందించడు, ఎలాంటి సహాయం చెయ్యడు, ఓ హాఫ్ దే పర్మిషన్ కూడా యివ్వడు అని. అప్పుడు నేనేమన్నానో గుర్తుందిగా, అందమైన ఆడది అందితే ఏ వయస్సు మగాడికైనా నోరూరుతుందని–జోగారావునే కాదు, అతని గెటప్‌ను కూడా మారుస్తానని, ఈరోజు మాసెక్షన్‌కి రా, నీకే తెలుస్తూంది. అయినా ప్రేమించటానికి అతనిలో ఏముందని........"

"దాన్దేముందిలే బాగా వయసు ముదిరినోళ్ళ బుట్టల్లో పడ్డ మంచి యువతులు లేరా."

"వాళ్ళంతా సెలెబ్రెటీస్, ఎక్సెప్షన్స్, వాళ్ళతో జోగారావును పోల్చుకుంటున్నావా. జోగారావు పెద్ద కళాకారుడా? తిరుగులేని నాయకుడా? తరగని ధనవంతుడా?...హా హా..." అంటూ విరగబడి నవ్వుతూ అంది విశాలాక్షి.

అది విని షాక్ తిని వెంటనే తేరుకున్నాడు జోగారావు. జోగారావుకి ఆమెమీద కోపం రాలేదు. ఎండమావుల్ని సెలయేటి చిన్ని అలల్లా భ్రమింపచేసిన తన మనో చాపల్యానికి తన మీద తనకే జాలేసింది. ఆ జాలికి గుండె కరిగిందేమో, కళ్ళు నిండాయి. జేబురుమాలుతో కళ్ళద్దుకొని హుందాగా ముందుకు సాగాడు జోగారావు. ★

## జనవరి 'నాగురించి నేను' - నగ్నముని

జనవరి చినుకు 'నాగురించి నేను' శీర్షికలో అక్కడక్కడ కొన్నిపదాలు అచ్చులో అదృశ్యమయ్యాయి. వాటిని యీవిధంగా చేర్చుకొని చదివితే స్పష్టత చేకూరుతుంది. పేజీ 61లో 'స్వతహాగా...అంటూ ప్రారంభమయ్యే పేరాలో, పదవవాక్యంలో– 'కొత్త మిత్రులు ఏర్పడ్డారు. 'రచన కొనసాగించమని తీవ్రంగా ఒత్తిడి చేశారు.' తరువాత అదేపేజీలో 'నిజానికి ఆనాడు... అంటూ ప్రారంభమయ్యే పేరా చివర్లో – ద్వంద్వ ప్రమాణాలతో పాలన కొనసాగించడం యివన్నీ అతి సమీపంగా నేను చూశాను. పేజీ 62 లో–"1979లో విరసానికి నేను రాజీనామా చేశాను." అని వుండాలి. అదేపేరాలో–'ప్రజాస్వామ్య పరిశోధనాకేంద్రం" పేర అనేకమంది పెద్దలతో ఉపన్యాసాలు యిప్పిం చాను'–అని వుంటే సరిపోతుంది.